క్లుప్తంగా

నేడు వేలం

గూడూరు: మద్యం అక్రమంగా తరలిస్తున్న కేసులో సీజ్ చేసిన మోటార్‌సైకిల్ విక్రయానికి మంగళవారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. రెండో పట్టణంలోని జానకిరాంపేట ప్రాంతంలోని ఎస్ఈబీ కార్యాలయంలో మంగళవారం 10 గంటలకు వేలం నిర్వహిస్తామన్నారు.

అభినందన



నారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నాయుడుపేటటౌన్: ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ ముదిరాజ్ పదవీ కాలం పొడిగించడంతో సోమవారం ఆయన్ని ఆ సంఘం నాయకులు పలువురు అభినందించారు. కార్పొరేషన్ చైర్మన్ పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు పలువురు నారాయణను కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి, అభినందనలు తెలిపారు.

మహిళలు, విద్యార్థులకు క్రీడా పోటీలు

సూళ్లూరుపేట: గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేట డీఓఎస్ కాలనీలో ఉన్న స్పేస్ సెంట్రల్ స్కూల్ మైదానంలో విద్యార్థులు, మహిళలకు రెండు రోజులుగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలకు గణతంత్రదినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

సమన్వయంతో పనిచేస్తున్నాం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): మండల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నామని, ఎలాంటి వర్గ విబేధాలు లేవని వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీన మన్నూరులో జరిగిన గౌరి పూజ వేడుకల్లో వచ్చిన వదంతులపై సోమవారం ఆయన సాక్షితో మాట్లాడారు. బాలాయపల్లి మండలంలో వైఎస్సార్ సీపీలో వర్గ విభేదాలు ఉన్నాయని కొందరు అభివర్ణించాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

బాధ్యతలు విస్మరిస్తే చర్యలు

సైదాపురం: బాధ్యతలు విస్మరిస్తే చర్యలు తప్పవని ఏఓ హైమావతి సిబ్బందిని హెచ్చరించారు. స్థానిక ఏఓ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ సహాయకులతో పంట నమోదుపై చర్చించారు. ఏఓ మాట్లాడుతూ ఈ రబీలో పంట సాగు చేసిన ప్రతి రైతు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచామన్నారు రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే, అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రబీ పంట సాగు చేస్తున్న రైతులు విధిగా పంట నమోదు చేయించాలని ఏఎస్ఓ వెంకటేశ్వర్లు కోరారు.

పీహెచ్‌సీలో మెరుగైన వసతులు

కోట: చిట్టేడు పీహెచ్‌సీలో మెరుగైన వసతులు కల్పించి, అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎంపీపీ దాసరి అంజమ్మ తెలిపారు. పీహెచ్‌సీ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని మెట్ట ప్రాంత గ్రామాల వారికి చిట్టేడు పీహెచ్‌సీ ఒక వరమన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లతో పాటు అత్యవసర సేవలు అందించేందుకు అన్ని సదుపాయాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఎంపీడీఓ భవానీ, వైద్యాధికారి నాగరాజు పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

రాపూరు: మండలంలోని రాపూరు, పంగిలి, సిద్దవరం గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన గ్రంథాలపై ప్రచారం నిర్వహించినట్లు త్రైత సిద్ధాంతం, ప్రబోధన సేవా సమితి అధ్యక్షుడు పెంచలనరసయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ గీత జ్ఞానం ద్వారా కర్మవిధానం తెలుసుకుని మోక్షం పొంది, జనన మరణ చక్రం నుంచి బయట పడాలని భగవంతుడి ప్రార్థించాలన్నారు.

ఆక్రమిత భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

దొరవారిసత్రం: గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో సోమవారం స్థానిక తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి ఆదేశాలు మేరకు రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఏకొల్లు రెవెన్యూ పరిధిలో ఉన్న 100, 104 సర్వే నంబర్లలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయం రెవెన్యూ అధికారులు దృష్టికి వెళ్లడంతో వెంటనే తహసీల్దార్ స్పందించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు.

జగనన్నని ఆశీర్వదిద్దాం

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



పెళ్లకూరులో పథకాల వివరాలు చెబుతున్న ఎమ్మెల్యే సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మనసారా ఆశీర్వదించి, రాష్ట్ర ప్రజలందరికీ మరో 30 ఏళ్లు సంక్షేమ ఫలాలు అందిద్దామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెళ్లకూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని ప్రశంసించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సేవ చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం మేరకు 175 సీట్లలో విజయం సాధించి, ఆయనకు బహుమతిగా అందిద్దామన్నారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల వేడి మొదలైందని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు అన్ని వర్గాల ప్రజలంతా సమష్టిగా ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మనదే

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరుస్తున్న అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఘన విజయం సాధించేలా పార్టీ శ్రేణులు కలిసి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. సోమవారం పెళ్లకూరులో ఎన్నికల ప్రచార కరపత్రాలను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచ్ వాణి, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, ఏఎంసీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుధాకర్, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, మధునాయుడు, చైతన్యకృష్ణారెడ్డి, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, రఘునాయుడు, ప్రసాద్ నాయుడు, మధుసూదన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, చిల్లకూరు వెంకురెడ్డి, మునివర్ధన్‌రెడ్డి, చంద్రారెడ్డి, జయరామయ్య, రాహుల్, లక్ష్మీనారాయణ, పాదర్తి నవీన్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం ధ్యేయం



మాట్లాడుతున్న షేక్ ఖాదర్‌బాషా

ఓజిలి: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని జగనన్న సచివాలయ, గృహసారథుల మండల కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా అన్నారు. ఓజిలి సచివాలయంలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అదేలా వలంటీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఖాదర్‌బాషాను నాయకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్రరాజు, ఉప సర్పంచ్ ముమ్మడి సుబ్బారావుయాదవ్, వైఎస్సార్ సీపీ నేతలు కొండూరు వెంకటసుబ్బరాజు, కొండూరు దామోదర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటల్లో రూ.29.03 లక్షల ఆదాయం



సీల్ టెండర్లను తెరుస్తున్న ఆలయ ఈఓ

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన వేలం పాటల ద్వారా ఆలయానికి రూ.29.03 లక్షలు ఆదాయం వచ్చిందని ఈఓ నవీన్ కుమార్ తెలిపారు. వచ్చే మార్చి 14 నుంచి 17వ తేదీ వరకు ఆలయంలో ముత్యాలమ్మ జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద తాత్కాలిక దుకాణాల ఏర్పాటు, ఆలయానికి సరఫరా చేయాల్సిన వస్తువులకు సంబంధించి వేలం పాటలు నిర్వహించామన్నారు. 11 రకాల అంశాలకు సంబంధించి వేలం పాటలు నిర్వహించగా 5 అంశాల వేలం పాటలకు పాటదారులు వచ్చారన్నారు. వీటికి వేలం నిర్వహించగా 29.03 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. గత ఏడాది రూ.18.15 లక్షలు రాగా, ఈ ఏడాది 29.03 లక్షలు వచ్చిందని అన్నారు. దీంతో గత ఏడాది కన్నా ఈ సారి రూ.10.88 లక్షలు అధికంగా వచ్చిందన్నారు. మిగిలిన వాటికి మరో సారి వేలం పాటలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి, ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు దువ్వూరు చంద్రారెడ్డి, ఎల్లంటి వేణురెడ్డి, పాల్గొన్నారు.

విశేష స్పందన



మాట్లాడుతున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

వాకాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 163 అర్జీలు సమర్పించారు. అందులో ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. ఆర్డీఓ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యకి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాకాటి నాగభూషణమ్మ, ఎంపీడీఓ గోపీనాథ్, ఇన్‌చార్జి తహసీల్దార్ సారంగపాణి, నాయకులు కొడవలూరు దామోదర్‌రెడ్డి, దువ్వూరు అజిత్‌రెడ్డి, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, మధురెడ్డి, వెంకటరత్నం, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

బెంచీల వితరణ



బెంచీలను అందజేస్తున్న దాత

వెంకటగిరి: వాకర్స్ కోసం రూ.70 వేల విలువ చేసే బెంచీలను దాత లక్కమనేని రాంబాబు వితరణ చేశారు. పట్టణంలోని విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాత క్రీడా మైదానంలో నిత్యం వ్యాయామం చేసేవారితోపాటు వాకింగ్ చేసే వారికి ఉపయుక్తంగా ఉండేలా వీటిని ఏర్పాటు చేయిస్తున్నట్లు దాత లక్కమనేని రాంబాబు తెలిపారు. యువసేన యువజన సంఘం అధ్యక్షుడు బి గిరీష్‌రెడ్డి మాట్లాడుతూ దాత తన తండ్రి లక్కమనేని నందగోపాల్ జ్ఞాపకార్థం బెంచీలను అందజేయడం అభినందనీయమన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

సైదాపురం: స్థానిక ఎంపీడీఓ, రెవెన్యూ కార్యాలయాల్లో సోమవారం పలు అభివృద్ధి పనులపై రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి అధికారులతో సమీక్షించారు. భూ పంపిణీకి సంబంధించి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు కరణం శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

సైదాపురం: మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను సోమవారం ఆత్మకూరు డీఎస్పీ కోటిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట రాపూరు సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ ఉమాశంకర్ ఉన్నారు.

పాఠశాలల తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈఓ

దొరవారిసత్రం: వేణుంబాకం ఎస్టీ కాలనీ, పాళెంపాడు తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను స్థానిక ఎంఈఓ మస్తానయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు మధ్యాహ్నభోజన పథకం అమలు తీరు, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా? లేదా? అని పరిశీలించి ఆరా తీశారు. ఆయన వెంట హెచ్ఎం రమణకుమార్ ఉన్నారు.

మెరుగైన సేవలు అందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

దక్కిలి: సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎంపీడీఓ కరిముల్లా సూచించారు. మండలంలోని సంగనపల్లె సచివాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సంగనపల్లి సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కష్టపడి పని చేసి మంచి పేరు పొందాలన్నారు.

కండలేరులో 50.607 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 50.607 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 1,372 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 138, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిస్‌కు 30, హైలెవల్ స్లూయిస్‌కు 50 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



నాయుడుపేటలో జరిగిన మోటార్‌సైకిల్ ర్యాలీలో సీఐ, ఎంవీఐ



వాకాడు: ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, ఆర్టీసీ అధికారులు



గూడూరు: మాట్లాడుతున్న డీఎస్పీ

గూడూరు: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో రూరల్, పట్టణ సీఐలు, ఎస్ఐలతో కలసి సోమవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోల్చితే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఆటోడ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ఏకాగ్రతతో నడపాలన్నారు. పరిమితికి మించి, ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. మద్యం సేవించి, నిబంధనలకు విరుద్ధంగా ఆటోలే నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సదస్సులో రూరల్ సీఐలు హజరత్‌బాబు, వెంకటేశ్వరరావు, దశరథరామారావు, రూరల్ ఎస్ఐ బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నాయుడుపేటటౌన్: వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ సీహెచ్ ప్రభాకర్‌రావు, సూళ్లూరుపేట ఎంవీఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలోని పాత బస్టాండు వద్ద సోమవారం జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని హెల్మెట్‌లు ధరించిన యువతతో పెద్ద ఎత్తున మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంవీఐ అనిల్ కుమార్ జెండా ఊపి, ప్రారంభించారు. ర్యాలీ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వరకు సాగింది. అక్కడ ప్రజలకు హెల్మెట్ అవశ్యకతపై అవగాహన కల్పించారు. సీఐ, ఎంవీఐ మాట్లాడుతు మద్యం తాగి వాహనాలు నడప కూడదన్నారు. ద్విచక్రవాహనాచోదకులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని సూచించారు. ఎస్ఐలు కృష్ణయ్య, వేణు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

వాకాడు: ద్విచక్ర వాహనచోదకులందరూ విధిగా హెల్మెట్ ధరించి, వాహనాలు నడపాలని ఎస్ఐ రఘునాథ్ తెలిపారు. వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ మధుశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వాకాడులో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. స్థానిక అశోక్ స్తంభం కూడలి నుంచి వాకాడు ఆర్టీసీ డిపో వరకు మోటార్‌సైకిల్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ కృష్ణమ్మ, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలి

చిల్లకూరు: డ్రైవర్లు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని చిల్లకూరు ఎస్ఐ గోపాల్ సూచించారు. మండలంలోని వరగలి క్రాస్ రోడ్డు వద్ద సోమవారం రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రతపై ర్యాలీ చేపట్టారు.

అవగాహన అవసరం

తడ: రోడ్డు భద్రత నియమాలపై అందరికీ అవగాహన అవసరమని ఎంవీఐ అనిల్‌కుమార్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం తడలో ఎస్ఐ శ్రీనివాసరెడ్డి, పోలీసులు, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆదర్శప్రాయుడు నేతాజీ



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య



బాలాయపల్లిలో నేతాజీకి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ అజ్మతుల్లా ఖాన్

వెంకటగిరి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శప్రాయుడని మున్సిపల్ కమిషర్ వెంకటరామయ్య అన్నారు. నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌వీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నేతాజీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జిలానీబాషా, నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు అలిమిలి మల్లికార్జున్, సుంకర రవి, న్యాయవాది నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లిలో..

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోటలో..

కోట: నేతాజీ సుభాష్ చంద్రభోస్ జయంతిని సోమవారం కోటలో బీజేపీ నాయకులు నిర్వహించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. సారంగం రమేష్‌బాబు, పెల్లేటి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.11.2 కోట్లతో ఉపాధి పనులు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సైదాపురం: మండలంలోని 31 పంచాయతీల్లో 2020 ఏప్రిల్ ఒకటి నుంచి 2022 మార్చి 31వ తేదీ వరకు రూ.11.2 కోట్ల వ్యయంతో ఉపాధి హామీ పనులు చేపట్టినట్లు ప్రిసైడింగ్ అధికారి, కందుకూరు క్లస్టర్ ఏపీడీ సంజీవరావు తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ అధ్యక్షతన సామాజిక తనిఖీ బృందాలు ద్వామా ఏపీడీ శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 పంచాయతీల్లో జరిగిన పలు పనుల్లో జరిగిన అవినీతికి సంబంధించి రూ.1.49 లక్షలు రికవరీకి ఆదేశించినట్లు చెప్పారు. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 2020 ఏప్రిల్ ఒకటి నుంచి 2022 మార్చి 31వ తేదీ వరకుజరిగిన ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్ కోసం ఈ సభను నిర్వహించినట్లు ఏపీడీ శ్రీహరిరెడ్డి చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ వెంకట్‌రెడ్డి, ఎస్ఆర్పీ రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు చిత్తలూరు పోలయ్య ,ఏపీఓలు మురళి, గిరి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు గూడూరు విద్యార్థి



విద్యార్థులతో పీడీ వెంకటసుబ్బయ్య

గూడూరు: స్థానిక జీఎస్ రాయులు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎస్‌కే లజీమ్ జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యాడని ఆ పాఠశాల హెచ్ఎం మున్వర్‌బాషా తెలిపారు. ఇటీవల నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు లజీమ్‌ను హెచ్ఎం మున్వర్‌బాషా, పీడీ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. ఫిబ్రవరి 9 నుంచి 12వ తేదీ వరకు బీహార్‌లోని పాట్నాలో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు.

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు..

జీఎస్ రాయులు మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. పాఠశాలకు చెందిన జిల్లాస్థాయిలో నమ్రత, మేఘన, ఇస్మాయిల్, నవీన్ ఇటీవల జరిగిన జిల్లాస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు లిటిల్ ఏంజెల్స్ చిన్నారులు



పోటీలకు ఎంపికైన లిటిల్ ఏంజెల్స్ క్రీడాకారులు

గూడూరురూరల్: పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూలు విద్యార్థులు జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర పాఠశాలల క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించడంతో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ బి.శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు.

భూ సమస్యల పరిష్కారానికే సాదాబైనామా



రెవెన్యూ సమస్యలు వింటున్న జేడీఏ ప్రసాద్, తదితరులు

చిల్లకూరు: రెవెన్యూ శాఖలో నెలకొన్న భూ సమస్యలను సత్వరం పరిష్కారానికే సాదాబైనామా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రసాద్ తెలిపారు. మండలంలోని తీపనూరు పంచాయతీలో సోమవారం తహసీల్దార్ స్వర్ణ ఆధ్వర్యంలో సాదా బైనామా గ్రామసభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో కొంత మంది అగ్రిమెంట్లు, స్టాంప్ కాగితాలపై భూముల క్రయ విక్రయాలను జరుపుకుని, వాటిపై పూర్తి స్థాయిలో హక్కులు పొందకుండా సాగు మాత్రమే చేసుకుంటూ ఉన్నారని, అలాంటి వారికి గ్రామ సభల ద్వారా పూర్తి స్థాయి హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, సర్పంచ్ దొడ్డగా వెంకటేశ్వర్లు, ఏఓ భవానీ తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక హోమాలు



రాపూరు: హోమంలో పాల్గొన్న భక్తులు



గూడూరు: హోమం చేస్తున్న అర్చకులు

రాపూరు: రాపూరులోని వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి సోమవారం ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అభిషేకం, పూలంగిసేవ, గణపతి హోమం, నవగ్రహ హోమం, వాసవీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం లలితాసహస్రనామ పారాయణం, పల్లకిసేవ భజన కార్యక్రమాలు నిర్వహించారు.

గూడూరులో ప్రత్యేక పూజలు

గూడూరు: కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బజారు వీధిలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో హోమాలు నిర్వహించారు.

సోమేశ్వర స్వామి ఆలయంలో హోమాలు

చిల్లకూరు: మండలంలోని బల్లవోలులో ఉన్న సోమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఉన్న రావి, వేప చెట్టుకు కల్యాణం చేశారు. తరువాత భక్తులకు అన్నదానం చేశారు.

డీఎస్పీతో జేసీఎస్ నేతల భేటీ



డీఎస్పీని సన్మానిస్తున్న నారాయణరెడ్డి

రాపూరు: తెలుగుగంగ అతిథి గృహానికి వచ్చిన ఆత్మకూరు డీఎస్పీ కోటిరెడ్డిని రాపూరు వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ ఇన్‌చార్జి దందోలు నారాయణరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి, ఆయన్ని సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బారెడ్డి, విజయ్, అనిల్‌కుమార్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, సీఐ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విత్తన కిట్ల పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు

ఓజిలి: మండలంలోని ఆర్మేనిపాడులో కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్రరాజు రైతులకు కూర గాయల విత్తన కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రిన్సిపల్ గోవిందరాజులు, గృహవిజ్ఞాన శాస్త్రవేత్త విజయ, ఎంపీటీసీ సభ్యుడు రఘురామరాజు పాల్గొన్నారు.